క్లుప్తంగా

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు



అభినందిస్తున్న ఈడీ కేదార్‌రంజన్ పాండు

జ్యోతినగర్: పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అన్నారు. పీటీఎస్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూల్‌లో జరిగిన స్టూడెంట్ కేబినెట్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థి నాయకులను అభినందించారు. ఏజీఎం బిజయ్‌కుమార్ సిగ్దర్, హెచ్ఎం డామినిక్, రాయపరెడ్డి, పాండే, శ్రీనివాస్, సుదేష్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి



మొక్క నాటుతున్న రేంజ్ అధికారి శ్రీనివాస్

మంథని: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంథని అటవీ రేంజ్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మంథని మండలం వెంకటాపూర్ జ్యోతిబాపూలే వసతి గృహంలో ఆదివారం అటవీశాఖ అధికారులు మొక్కలు నాటారు. సెక్షన్ ఆఫీసర్ సోని కిరణ్, బీట్ అధికారులు రామ్మూర్తి, మెగ రాజు ప్రదీప్, పవన్, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

పెద్దపల్లిరూరల్: పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం మండలశాఖ అధ్యక్షుడు ఎండీ ముస్తఫా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 30న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు నరేశ్, రాజేశం, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

పరామర్శ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతి మామ బండారి చంద్రయ్య ఇటీవల మరణించారు. కాగా ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, నాయకురాలు దాసరి ఉష పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు బండారి శ్రీనివాస్‌ను పరామర్శించి సంతాపం తెలిపారు.

ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించాలి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని గోదావరినది తీరంలోని హిందూ శ్మశానవాటికలో ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించాని డిమాండ్ చేస్తూ, ఆదివారం స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రతినిధులు నిరసన తెలిపారు. శ్మశానవాటికను సందర్శించిన స్వచ్ఛంద సంస్థ ఐక్యవేదిక నిర్వాహకులు శ్మశానవాటికలోని సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 2020 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు బల్దియా ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించిందని, కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కాంట్రాక్టర్లు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనే సాకుతో ఉచిత అంత్యక్రియలను నిలిపివేయడం సరికాదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి యాజమాన్యం స్పందించి ఉచిత దహన సంస్కారాలు అమలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివకుమార్, ఐక్యవేదిక ప్రతినిధులు పల్లర్ల రమేశ్, గోలివాడ చంద్రకళ, మద్దెల దినేశ్, జక్కని శ్రీలత, కొమ్మ చందుయాదవ్, సుద్దాల అనురాజ్, రినికుంట్ల నరేంద్ర, నజీమ, శ్రీలత, నస్రీన్, కంది సుజాత, మందల రమాదేవి, గాదం సరిత, బిల్లా శ్రీదేవి, బోగె లత తదితరులు పాల్గొన్నారు.

రహదారి గుంతలమయం



సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల నుంచి వచ్చే రోడ్డు నుంచి స్వప్నకాలనీకి వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు కురవడంతో రోడ్లు మరింత అధ్వానంగా మారడంతో రాత్రివేళ ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు గుంతలను పూడ్చివేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వసతుల లేమి.. వరద బురద



ఆవరణలో అంతా వర్షపు నీరే



వరద నీటిలోనే టెస్ట్ డ్రైవ్‌లు



నిలిచిన వరదనీరు

చినుకు పడితే చిత్తడి. వరద నీటితో నిండిపోయి ఆవరణమంతా అధ్వానం. అసలే వసతుల లేమి ఉన్నచోట వరద బురద. నీటిలో టెస్ట్ డ్రైవ్‌లు ఒకవైపు, ఎంవీఐల గది చుట్టూ చేరిన వర్షపు నీటితో లైసెన్స్‌లు మరోవైపు. పనుల నిమిత్తం ఆర్టీఏ కార్యాలయానికి వచ్చే జిల్లావాసులకు చుక్కలు కనిపిస్తున్నాయి. వారం రోజులుగా చెరువులో ఉన్నట్లుగా ఉందని, తమ గది మొత్తం ఉరుస్తుందంటూ 'సాక్షి'తో చెప్పుకొచ్చారు ఎంవీఐలు. ఏ జిల్లాలో లేనివిధంగా అసౌకర్యాలకు నిలయంగా పెద్దపల్లి జిల్లా రవాణాశాఖ కార్యాలయం నిలుస్తోందని వాపోయారు. జిల్లా కేంద్రంగా మారి 8ఏళ్లు కావస్తున్నా రవాణాశాఖ కార్యాలయంలో మార్పు లేదంటున్నారు జిల్లావాసులు. కనీసం రోజూ వచ్చే అధికారులు, సిబ్బందికైనా తమ ఆఫీసు స్థితిగతులు కానరావట్లేదా అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు పనుల నిమిత్తం వచ్చివెళ్లేవారు. కార్యాలయంలో ఇప్పటికైనా సౌకర్యాలు మెరుగుపరచాలని కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

కట్టమైసమ్మ తల్లికి బోనాలు



బోనంతో చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద కట్టమైసమ్మతల్లికి ఆదివారం బోనం మొక్కులు చెల్లించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి తదితరులు బోనమెత్తుకుని ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తలు గండు రంగయ్య, శ్రీనివాస్, సంపత్ ఉన్నారు.

సింగరేణి నిర్లక్ష్యం.. పంటపొలాల మునక

- ఓబీ మట్టికుప్పలతో పొలాల్లో నిలుస్తున్న వరదనీరు
- వరినారు మురుగుతోందని రైతన్న ఆందోళన



పంట పొలాల్లో నిలిచిన వరద నీరు

రామగుండం: జీవితకాలం ముగిసి బొగ్గు తవ్వకాలు నిలిచిపోయిన మేడిపల్లి ఓపెన్‌కాస్టు నిర్వాసిత గ్రామాల రైతులకు కష్టాలు తప్పడం లేదు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో ఓబీ మట్టికుప్పలతో పంటపొలాల్లో వరద నీరు నిలుస్తోంది. ఓపెన్‌కాస్టు ఏర్పాటుకు ముందు సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్‌లోని పంటపొలాల్లో రెండు సీజన్లలో వరిసాగు, అంతర పంటలుగా కూరగాయల సాగు చేసేవారు. ఓపెన్‌కాస్టు ఏర్పాటుతో 90శాతం సాగు భూములు సేకరించారు. లింగాపూర్ గ్రామ శివారులోని సుమారు 20మంది రైతులకు చెందిన 50ఎకరాల విస్తీర్ణంలో ఓబీకుప్పల పక్క నుంచి వరదనీరు గోదావరినదిలో కలిసేందుకు కందకం తవ్వారు. అయితే వర్షంతో పిచ్చిమొక్కలు, ఓబీ కుప్పల మట్టి కూలడంతో కందకం మూసుకుపోతోంది. దీంతో ఏటా వర్షాకాలంలో నేతులకుంట, ఊరకుంట, పెద్దచెరువు, నవ్వోతుకుంట, అవుసుల కుంటలలో నీరు నిండి దిగువకు ఓబీ మట్టికుప్పల పక్కఉన్న పంట పొలాల్లోకి వరద నీరు చేరుతోంది. దీంతో నిల్వ నీటితో నారు మురిగిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సర్కారు ఆసుపత్రికి రోగుల తాకిడి

- 40మందికి పైగా ఓపీ.. 20వరకు ఐపీ కేసులు
- ఇందులో ఎక్కువగా జ్వరపీడితులే
- పెచ్చులూడుతున్న భవనం



చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

మంథని: వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు రోగుల తాకిడి పెరిగింది. మంథనితో పాటు ముత్తారం, రామగిరి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న మంథని సామాజిక వైద్యశాలకు రోజుకు 200 నుంచి 250 మంది రోగులు వస్తున్నారు. ఇందులో 30 నుంచి 40 మంది జ్వరపీడితులే ఉంటున్నారు. 10 నుంచి 15 మంది ఇన్‌పేషెంట్లుగా చేరి వైద్యం పొందుతున్నారు. చాలామంది చలి జ్వరంతో వస్తున్నారని, కొన్ని మలేరియా కేసులు కూడా నమోదవుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

పెచ్చులూడుతున్న భవనం..

ఆస్పత్రి భవనం పెచ్చులూడుతున్నాయి. ఐపీ, ఓపీ వార్డుల్లో అదే పరిస్థితి నెలకొనడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. భవనం మరమ్మతు, ఆస్పత్రిని 100పడకలకు పెంచేందుకు ప్రతిపాదనలు చేశారు. ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంది. ఆస్పత్రి భవన నిర్మాణానికి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు కాగా స్థల వివాదం కారణంగా నిధులు మళ్లించబడ్డాయి. ఆస్పత్రిని మరో భవనంలోకి మార్చాలని పలువురు కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణివ్యాప్తంగా ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని హెచ్ఎంస్ సంఘం ఆర్జీ–3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొమ్ము మధునయ్య, కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఆదివారం ఆర్జీ–3 ఏరియా కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రమాదాల నివారణకు సింగరేణి యజమాన్యం రక్షణ, సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించాలని, కార్మికులకు మనోధైర్యం కలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి యజమాన్యం అన్ని జాతీయ కార్మిక సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి, రాబోయే ఏడాదికి గాను రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేలా చూడాలని ఆర్జీ–3 ఏరియా హెచ్ఎంఎస్ నాయకులు కోరారు.

పరిహారం పెంచాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ముత్తారం: మండలం మీదుగా వెళ్తున్న ఎన్‌హెచ్ 163జీ రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న భూములకు ఎకరానికి రూ.20లక్షల పరిహారం చెల్లింపు చేసేలా చూడాలని మంత్రి శ్రీధర్‌బాబును బాధిత రైతులు కోరారు. హైదరాబాద్‌లో ఆదివారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి ఫోన్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షకు రైతుల బాధను వివరిస్తూ, రామగిరి మండల రైతులలాగా పరిహారం పెంచేలా చూడాలని ఆదేశించినట్లు బాధిత రైతులు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, నాయకులు జంగ మోహన్‌రెడ్డి, గాదం శ్రీను, చాంద్‌పాషా, తాటిపాముల శంకర్, దేశిని రాజేశం తదితరులు ఉన్నారు.

అధికారులు ఒత్తిడికి గురిచేస్తున్నారు

రామగిరి: కొన్నిరోజుల క్రితం గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల విషయంలో మైనింగ్ సూపర్‌వైజర్స్‌ని స్టేట్‌మెంట్ ఇవ్వాలని అధికారులు ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆదివారం సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డికి ఓసీపీ–2 మైనింగ్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. దీనిపై ఐఎన్‌టీయూసీ పక్షాన స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. మైనింగ్ సిబ్బంది తహర్, సాదిక్, రామస్వామి, రాంచందర్, శ్రీనివాస్, సంతోష్, రాజ్‌కుమార్, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కె.ఎస్.చారి, సెంట్రల్ కమిటీ నాయకులు ఎల్లంకి రామరావు, బత్తుల రమేష్, వెంకటేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొగ్గుగనుల ప్రైవేటీకరణ విధానాలు తిప్పికొట్టాలి

గోదావరిఖని: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు 29 నుంచి ఆగస్టు 5వరకు యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రను బెల్లంపల్లిలో సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభిస్తారన్నారు. 31న సింగరేణి పరిరక్షణ యాత్ర గోదావరిఖనికి వస్తుందన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.రామాచారి, జి.జ్యోతి, ఎస్.రవీందర్, గణేశ్, నర్సయ్య, ఓదెలు, బిక్షపతి, నాగమణి, రాజు, రాజమౌళి, వెంకన్న పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇళ్లు



మంథని: కూలిన ఇల్లు

మంథని: మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన పోయిల రాయమల్లు, అతని సోదరుడు రాములుకు చెందిన ఇళ్లు వర్షానికి కూలిపోయాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇద్దరికి చెందిన ఇళ్లు నేలమట్టమయ్యాయి. ప్రభుత్వ ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కూలిన ఇంటిగోడలు

ధర్మారం: మండలంలోని రామయ్యపల్లికి చెందిన మార్క సత్తయ్య, ఎల్లమ్మకు చెందిన ఇళ్లగోడలు ఆదివారం కూలిపోయాయి. దీంతో ఇంటి పైకప్పు సైతం సగభాగం కిందపడిపోయింది. సంఘటన స్థలాన్ని పంచాయతీ కార్యదర్శి మౌనిక సందర్శించి నష్టం అంచనా వేశారు. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ మూల మంగ కోరారు.

బదిలీ కార్యదర్శి, ఉపాధ్యాయులకు సన్మానం

కమాన్‌పూర్: మండలంలోని గుండారం పంచాయతీ కార్యదర్శి గర్రెపల్లి నరేశ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మల్లయ్య, స్వరూప, సతీశ్ ఇటీవల బదిలీ అయ్యారు. కాగా వారిని ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలుతో పాటు గ్రామస్తులు సన్మానించారు. తహసీల్దార్ ఆరిఫొద్దిన్, మాజీ ఉప సర్పంచ్ రాసకొండ చంద్రమౌళి పాల్గొన్నారు.

పోచమ్మతల్లికి బోనం మొక్కులు



పెద్దపల్లిరూరల్: బోనాలతో మహిళలు



రామగుండం: ఆలయంలో మహిళలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ముత్యాల పోచమ్మతల్లికి మేరుసంఘం ఆధ్వర్యంలో బోనాలతో మొక్కులు తీర్చుకునేందుకు ఆదివారం ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం మొక్కులు చెల్లించారు. ఎల్లమ్మ చెరువుకట్ట సమీపంలోని కట్టమైసమ్మ ఆలయంలోనూ ఆదివారం కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

నల్లపోచమ్మ తల్లికి..

రామగుండం: ఆషాఢమాసం పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని నల్లపోచమ్మ తల్లికి బోనాలు సమర్పించాఆరు. మహిళలు బోనం మొక్కులు చెల్లించారు. కార్పొరేటర్ కౌశిక లత–హరి దంపతులు బోనం మొక్కులు చెల్లించారు.

పెద్దమ్మతల్లి బోనాల జాతర



కల్యాణ్‌నగర్‌లో ఊరేగింపు

గోదావరిఖనిటౌన్: నగరంలోని గంగానగర్, కళ్యాణ్ నగర్ ఏరియాల్లో ఆదివారం పెద్దమ్మతల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి గంగానగర్‌లోని పెద్దమ్మతల్లి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి బోనం సమర్పించారు. కళ్యాణ్‌నగర్ చౌరస్తాలో కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005-06లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళానం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులు రిటైర్డ్ ఎంఈవో సాగర్‌రావు, ఉపాధ్యాయులు రఘు, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, రామస్వామి, వెంకటేశ్వర్, లక్ష్మణ్, పద్మను సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

గాయపడిన ఉద్యోగులకు పరామర్శ

గోదావరిఖని: రామగుండం రీజియన్–1 ఏరియాలోని జీడీకే–2 ఇంక్లయిన్‌లో రూఫ్‌ఫాల్ ప్రమాదంలో గాయపడిన ఉద్యోగులను సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పరామర్శించారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఒమేగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులు సంపత్, శంకర్, నోయల్‌రాజ్‌ను పరామర్శించారు. ఉద్యోగులకు అందుతున్న వైద్యసేవలు ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని డీవైసీఎంవో డాక్టర్ బాలకోటయ్యను ఆదేశించారు.

ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని: రామగుండం రీజియన్–1లోని జీడీకే–2 ఇంక్లయిన్ గని ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఒమెగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులను రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదివారం పరామర్శించారు.

రైస్‌మిల్ లారీ డ్రైవర్ల సమస్యలపై ఆందోళన చేస్తాం

సుల్తానాబాద్: రైస్‌మిల్ లారీ డ్రైవర్ల సమస్యలపై సోమవారం నుంచి ఆందోళన చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, ముత్యంరావు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పెద్దమ్మ గుడి వద్ద ఆదివారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేదాకా నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసనలు తెలపడంతో పాటు అధికారులకు వినతిపత్రం అందించాలని పిలుపునిచ్చారు.

31న హిందీ పండిట్ ఉద్యోగానికి ఇంటర్వ్యూ

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో ఆదర్శ విద్యాలయంలో 6వ తరగతి నుంచి 10 తరగతి వరకు కాంట్రాక్టు పద్ధతిలో హిందీ బోధించడానికి 31 విద్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. అభ్యర్థులు డిగ్రీతో పాటు హెచ్‌పీటీ, టెట్ పూర్తి చేసి, రెండేళ్ల అనుభవం ఉండాలనినారు. ఆసక్తి గల వారు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

జూలపల్లి: పంచాయతీ కార్మికుల హక్కుల సాధనకు 30న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సంపత్, గౌరవాధ్యక్షుడు బాణయ్య కోరారు. జూలపల్లిలో ఆదివారం మాట్లాడారు.

కోడి పందెం రాయుళ్లపై కేసు

కమాన్‌పూర్: పేంచికల్‌పేట గ్రామ శివారులో కోడి పందెలాడుతున్న వారిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు కమాన్‌పూర్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ముగ్గురు వ్యక్తు లు పట్టుపడగా.. మరో నలుగురు పారిపోయినట్లు చెప్పారు. రూ.4,730 నగదుతోపాటు రెండు సెల్‌ఫోన్లు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

హెడ్‌కుక్ పోస్టుకు దరఖాస్తులు

యైటింక్లయిన్‌కాలనీ: పాలకుర్తి మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న హెడ్‌కుక్ పోస్టుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రామగుండం మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఆదివారం తెలిపారు. స్థానికంగా నివాసం ఉంటూ పదో తరగతి ఉత్తీర్ణత పొంది 18ఏళ్లు నిండిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ సంతోష్‌నగర్ ఏరియాలో నిర్వహిస్తున్న కేజీబీవీ పాలకుర్తి పాఠశాలలో 29 నుంచి ఆగస్టు 3లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ డిమాండ్‌తోనే ఎల్లంపల్లి నీటి పంపింగ్

ధర్మారం: కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో చెరువులు, కుంటలు నింపాలని, లేనిపక్షంలో ఆగస్టు 2న తామే పంప్‌హౌస్‌లను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ డిమాండ్ చేయటంతో ప్రభుత్వం దిగివచ్చిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలంలోని నందిపంప్‌హౌస్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ డిమాండ్‌తోనే ఎల్లంపల్లి నీటిని పంపింగ్ చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, సహకార సంఘాల జిల్లా ఫోరం అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జితేందర్‌రావు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ బస్సుయాత్ర విజయవంతం చేయండి

పెద్దపల్లిరూరల్: సింగరేణి పరిరక్షణ బస్సుయాత్రను విజయవంతం చేయాలని సీపెల్లి రవీందర్ కోరారు. సింగరేణి బొగ్గుగనుల వేలం నిలపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29 నుంచి ఆగస్టు 5వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. పెద్దపల్లిలో ఆదివారం ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరారు. నాయకులు అశోక్, ప్రశాంత్, శ్రావణ్, నవీన్, వినయ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి భూములు రెవెన్యూ అధికారులకు అప్పగించండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక గ్రామ భూనిర్వాసితులకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీ భూములను రెవెన్యూ అధికారులకు అప్పగించాలని ఆర్జీ–2 ఏరియా సింగరేణి యాజమాన్యానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. న్యూమారేడుపాక భూముల పట్టా సర్టిఫికెట్ విషయంలో ఏప్రిల్ 15, 2024న హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సర్వే నిర్వహించారు. ప్రస్తుతం సింగరేణి ఆధీనంలో ఉన్న భూములను వెంటనే జిలా రెవెన్యూ అధికారులకు అప్పగించాలని 12న రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయవాది నాగరాజు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుల్తానాబాద్: పట్టణంలో సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరలో అంతరాయం ఉంటుందని ఏఈ రంగు శంకరయ్య తెలిపారు. పట్టణంలో మరమ్మతు పనుల దృష్ట్యా విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.